# పేద విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి


విద్యార్థులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, జూలై 9: పేద విద్యార్థులకు విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో దాదాపు 500 పైగా ప్రవేశాలతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారికి మెరుగైన సౌకర్యంతో నూతన భవనాన్ని నిర్మించ సంకల్పించామన్నారు. ఈ సందర్భంగా ఇంటర్‌బోర్డు జిల్లా నోడల్ అధికారి వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, నిజాం, నాయకులు కోటయ్య, అధ్యాపకులు నర్సింహులు, రవిప్రకాశ్, హరిత, సత్యం, తస్కిన్, హిప్స, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై జగన్‌మోహన్

లింగాల, జూలై 9 : మండల కేంద్రంలో నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలను ఎస్సై జగన్‌మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్‌మోహన్ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 20 వాహనాలను సీజ్ చేయగా మరో 15 వాహనాలను వారి సొంత డబ్బులతో నెంబర్ ప్లేట్స్ బిగించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

బిజినేపల్లి, జూలై 9 : పంచాయతీ కార్యదర్శులు తమకు కేటాయించిన గ్రామాల్లో ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ఖతాలప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన ఛాంబర్‌లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలం ఉన్నందున పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో రాములునాయక్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## మద్దిమడుగు అంజన్న హుండీ లెక్కింపు

అమ్రాబాద్, జూలై 9 : పదర మండలం మద్దిమడుగు శ్రీపబ్బతి ఆంజనేయస్వామి హుండీలను మంగళవారం లెక్కించినట్లు ఆలయ ఈవో రంగాచారి తెలిపారు. ఈ హుండీలో రూ.41.88లక్షలు, 5 కేజీల 130గ్రాముల మిశ్రమ వెండిని భక్తులు స్వామివారికి సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ జైపాల్, నాగరాజు, అజయ్, జంగయ్య, అర్చకులు వీరయ్య, వాసు, రఘు, బ్యాంకు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వాగ్ధానాలు అమలు చేయాలి

పెద్దకొత్తపల్లి, జూలై 9: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను ప్రభుత్వం నెరవేర్చాలని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం తాసీల్దార్ ఇబ్రహీంఅలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులకు వానకాలం సీజన్ ప్రారంభమై విత్తనాలు వేసుకుంటున్నా నేటికీ రైతు భరోసా డబ్బులను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చే వరకు బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు.

అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్‌కు అందజేశారు.

## ఇండ్లపై విద్యుత్ వైర్ల తొలగింపు

కల్వకుర్తి, జూలై 9 : కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ఇండ్లపై ఉన్న 11కేవీఏ విద్యుత్ వైర్లను మంగళవారం విద్యుత్ సిబ్బంది తొలగించారు. విద్యుత్ తీగలు ఇండ్లపై నుంచి వెళ్లాడంతో ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని మున్సిపల్ కౌన్సిలర్ సైదులు కొన్ని రోజులుగా విద్యుత్ అధికారులకు విన్నవిస్తువచ్చారు. సమస్యను పనిష్కరించాలని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్లకు వినతిపత్రాలు ఇచ్చారు. చివరకు విద్యుత్ అధికారులు ఇండ్లపై నుంచి ఉన్న 11కేవీఏ విద్యుత్ వైర్లను తొలగించడం పట్ల మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఎమ్మెల్యే నారాయణరెడ్డిలకు మున్సిపల్ కౌన్సిలర్ సైదులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ వైర్లు తొలగించడం పట్ల ఇందిరానగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ హామీలన్నీ నీటి మూటలు


తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఊర్కొండ, జూలై 9 : కాంగ్రెస్ ఎన్నికల హామీలన్నీ నీటిమూటలే నని తెంగాణ రాష్ట్ర కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యుడు శాంసుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన బీజేపీ మండల నాయకులతో కలిసి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నీయంత పాలన గురించి తాసీల్దార్ చిన్నకిష్టప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్ గౌడ్, అనంద్ గౌడ్, వెంకట్ గౌడ్, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## కొలువుదీరిన పీర్లు

బల్మూరు, జూలై 9 : మండలంలోని ఆయా గ్రామాల్లోని పీర్ల చావిడీల్లో నిర్వాహకులు సోమవారం రాత్రి పీర్లను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తులు మంగళవారం పీర్లకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

# సొంత పనులకు పంచాయతీ ట్రాక్టర్

- పట్టించుకోని అధికారులు


గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో పశుగ్రాసం తీసుకొస్తున్న దృశ్యం

వంగూరు, జూలై 9 : గ్రామీణ పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్‌ను మంజూరు చేసింది. ట్రాక్టర్‌తో పాటు ట్రాలీ, ట్యాంకర్, డోజర్ సహాయంతో కూడిన ఇంజిన్ వచ్చాయి. గ్రామ అభివృద్ధికి ట్రాక్టర్‌ను వినియోగించుకోకుండా సొంత అవసరాలకు కొందరు నేతలు వాడుకుంటున్నారు. మండలంలోని కోనేటిపూర్ గ్రామంలో అధికార పార్టీకి చెందిన ఓ నేత గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్‌ను తమ సొంత పనుల కోసం వాడుకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు నేతకు చెందిన బర్రెల షెడ్డులో వాటి కోసం నిత్యం ట్యాంకర్ ద్వారా తొట్టిలోకి నీటిని తీసుకురావడంతోపాటు ట్రాలీలో పశుగ్రాసం తీసుకొస్తూ తమ సొంత పనులకు వాడుకోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామాభివృద్ధికి వాడుకోవాల్సిన ట్రాక్టర్‌ను అధికారుల నిర్లక్ష్యంతో ఆ నేత సొంత పనులకు వాడుకోవడం అధికారులకు కనిపించడం లేదా అని గ్రామస్తులు పేర్కొన్నారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగంను వివరణ కోరగా గ్రామ పంచాయతీ వద్ద ట్రాక్టర్‌ను ఉంచితే సెక్యూరిటీ లేదని సదరు నేత ఇంటి సమీపంలో చెట్టు నీడన నిలిపినట్లు తెలిపారు. కానీ వారు సొంత పనులకు వాడుకుంటున్న విషయం తెలియదని బుకాయించారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అలుగు నిర్మాణం చేపట్టాలి



నల్లవెల్లి కూడలిలో ధర్నా చేస్తున్న సభ్యులు

నాగర్‌కర్నూల్, జూలై 9 : తొలగించిన అలుగు ని ర్మాణం చేపట్టాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేం ద్రంలోని నల్లవెల్లి కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కాశన్న మాట్లాడుతూ బి జినేపల్లి మండలం నందివడ్డేమాన్‌లోని ఆవులోనికుంట శిఖం భూమి అక్రమంగా వేముల శ్రీనివాసులు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొని అలుగును తొలగించి భూమిని కబ్జాచేసి రియల్‌వ్యాపారం చేస్తున్నాడని పేర్కొన్నారు. నీళ్లు నిలువ ఉండకుండా కుంటలో అలుగును తొలగించడంతో మూగజీవాలు నీటికోసం ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. వెంటనే కబ్జా చేసిన స్థలాన్ని ఖాళీ చేయాలని, ఈ సమస్యపై నెలరోజుగా దళితు నుంచి గ్రామ దళితులు ఆ భూమిపై కలెక్టర్, ఆర్డీవో, తాసీల్దార్, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, గ్రామస్తులు శ్రీనివాసులు, వీరస్వామి, సుదర్శన్‌కుమార్ ఉన్నారు.

## పంపిణీకి గడ్డి విత్తనాలు సిద్ధం

కోడేరు, జూలై 9 : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు తీసుకోవాలని కోడేరు మండల పశువైద్యాధికారి భానుకిరణ్ మంగళవారం తెలిపారు. మండలానికి ప్రభుత్వం రెండు టన్నుల పశుగ్రాస విత్తనాలను సరఫరా చేసిందని, అలాగే ఎస్ఎస్‌జీ జొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదారు పాసుబక్కులు జిరాక్స్‌తో వచ్చి తీసుకెళ్లాలని సూచించారు.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీ

పెద్దకొత్తపల్లి, జూలై 9 : మండలంలోని సాతాపూర్, పెద్దకొత్తపల్లిలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారి చంద్రశేఖర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి

చారకొండ, జూలై 9: చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండడంతోనే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ ఘటనపై సీఎం స్పందించి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఎం జిల్లా నేత బాలస్వామి మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ ఇటీవల తను ఎదుర్కొంటున్న వివక్ష, వేధింపులపై ఎస్పీకి లిఖీత పూర్వకంగా ఫిర్యాదు చేసి స్పందించకపోవడంతో ఈ దారుణానికి పాల్పడాడని పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. పోలీసు ఉన్నాతాధికారుల నిర్లక్ష్యంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు

. ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సీఐ, కానిస్టేబుళ్లపై కఠిన చర్యలు తీసుకొని, ఎస్సై కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోని, న్యాయం డిమాండ్ చేశారు.

## బేడీలతో అరెస్ట్ చేయడం దుర్మార్గం

- కల్వకుర్తి కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన


కోర్టు ఆవరణలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కల్వకుర్తి, జూలై 9 : భద్రాచలం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది కృష్ణ ప్రసాద్‌పై పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేసి బేడీలతో అరెస్ట్ చేయడం దుర్మార్గమని కల్వకుర్తి బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం కల్వకుర్తి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. హంతకులు, దోపిడీ దొంగలను అరెస్ట్ చేసినట్లు న్యాయవాదిని అరెస్ట్ చేసి సంకెళ్లతో కోర్టుకు తీసుకురావడం దారుణమన్నారు. ఈ ఘటనను కల్వకుర్తి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. న్యాయవాదిని అక్రమ కేసులతో అరెస్ట్ చేశారని, అత్యుత్సాహానికి పాల్పడ్డ పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ, కార్యదర్శి లక్ష్మణ్‌రాజ్, న్యాయవాదులు వెంకట్‌గౌడ్, జయలక్ష్మి, అమరేందర్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, మల్లేశ్, జయంత్‌కుమార్, నాగరాజ్, రామ్‌గోపాల్, శివకుమార్, శ్రీకాంత్, ప్రశాంత్, మల్లేశ్, శ్రీను పాల్గొన్నారు.

## మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు


ఫిర్యాదు చేసిన పత్రాన్ని చూపుతున్న సుజాత

నాగర్‌కర్నూల్/బల్మూరు, జూలై 9 : కూలీ పనులకు వెళ్లిన తనపై కొందరు అకారణంగా దాడి చేశారని గడ్డం సుజాత మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. నాగర్‌కర్నూల్ పట్టణంలో నివాసం ఉంటున్న సుజాత నాగనూలు రోడ్డులో గల ఓ ప్లాటువద్ద కూలీ పనులు వెళ్లగా జబ్బార్, రఫీ, హలిఫ్, నతికారి బేగం, యూసూఫానాబేగం, హతికారిబేగం మరికొందరు కలిసి దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయమై నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌లో ఈనెల 8వ తేదీన ఫిర్యాదు చేయడానికి వెళితే మధ్యాహ్నం 12:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కూర్చోబెట్టుకొని పంపించారని ఆవేదన వ్యక్తం చేసింది. తనతో ఫిర్యాదు తీసుకోలేదని పేర్కొంది. తనపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. అదేవిధంగా హైదరబాద్‌లోని మానవహక్కుల కమిషన్‌కు బల్మూరు పోలీసులపై మంగళవారం ఫిర్యాదు చేసినట్లు మండలంలోని జినుకుంట గ్రామానికి చెందిన ఎం.బాలస్వామి తెలిపారు. తన కుమారుడు మహేశ్ అదేగ్రామానికి చెందిన భానుమతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. దీనిపై భానుమతి తండ్రి, బంధువులు మహేశ్‌పై గతంలో కేసులు పెడుతే జైలుకు వెళ్లాడు. బెయిల్‌పై మహేశ్ తిరిగి గ్రామానికి వచ్చాడు. గత నెల జూన్ 9న మహేశ్, భానుమతి ఇద్దరు కలిసి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. భానుమతి బంధువులపై చట్టపరంగా చర్యలు తీసువాలని మహేశ్ తండ్రి బాలస్వామి బల్మూరు పీఎస్‌లో, నాగర్‌కర్నూల్ ఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, తన కుమారుడు, కోడళ్లను మానసికంగా వేధించిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయిస్తే పట్టించుకోలేదని పేర్కొన్నారు. విషయమై మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత


ఇంటి నిర్మాణానికి ట్రాక్టర్‌లో తీసుకొచ్చిన స్టీల్, సిమెంట్

కల్వకుర్తి, జూలై 9 : కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన గంజి లక్ష్మయ్య ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేయూత నందించింది. పేద కుటుంబానికి చెందిన లక్ష్మయ్యకు ఇంటి నిర్మాణానికి సాయం చేస్తానని ఆ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం ఇంటి నిర్మాణానికి స్టీల్, సిమెంట్‌ను పంపించారు. తన ఇంటి నిర్మాణానికి చేయూత నందించిన ఉప్పల వెంకటేశ్‌కు లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిశోర్, సంతోష, మల్లేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

కల్వకుర్తి, జూలై 5 : కల్వకుర్తి పట్టణంలో మంగళవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఏబీవీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రశాంత్, వంశీ, హరీశ్, చందు, నాయకులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం


కల్వకుర్తిరూరల్ : బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కల్వకుర్తిరూరల్/ఊర్కొండ, జూలై 9 : కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు సమీనాబేగం, ప్రసన్న, రాజేశ్వరి, శంకర్‌లను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. అలాగే ఊర్కొండ మండలంలోని ఉర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న యాదయ్యగౌడ్ కల్వకుర్తి మండలం మార్చర్ల జిల్లా పరిషత్‌కు బదిలీగా వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు యాదయ్యను సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దేవయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణగౌడ్, హెచ్ఎం రామేశ్వర్, ఉపాధ్యాయులు రమాదేవి, ఉజ్వల, విజయలక్ష్మి, దేవిలాల్‌చౌహాన్, మురళీమోహన్ గౌడ్, చంద్రశేఖర్, శివకుమార్, నాయకులు కృష్ణ గౌడ్, బాలరాజ్ గౌడ్, రాజు పాల్గొన్నారు.


పాలమూర్ విభాగ్ ప్రముఖ్‌ను సన్మానిస్తున్న బాల్‌నారాయణ

### అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, జూలై 9 : పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో పాలమూర్ విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ తాయి చంద్రశేఖర్ గుప్తా ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల సమితి అధ్యక్షుడు డాక్టర్ బంధం బాల్‌నారాయణ హాజరై మాట్లాడారు. చంద్రశేఖర్ గుప్తా సరస్వతి శిశుమందిర్ విద్యాపీఠం ద్వారా శిశు మందిరాలకు శైక్షణిక్ ప్రముఖ్‌గా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. అనంతరం అతని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సుధాకరయ్య, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్, ఆనంద్ కుమార్, భాస్కర్, ఆచార్య బృందం, ఇందిరమ్మ, క్రాంతికుమార్, లావణ్య, స్వప్న, ఉదయకుమారి, మాధవి, సరిత, గౌసియా పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి

కొల్లాపూర్, జూలై 9 : ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నాయకుడు కట్టా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫొటో, వీడియోగ్రాఫర్లకు ఇన్సూరెన్స్‌తోపాటు హెల్త్‌కార్డులను ఇవ్వాలన్నారు. సబ్సిడీతో కూడిన లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు. తమ సంఘం ఆధ్వర్యంలో తమ హక్కుల కోసం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషిచేద్దాం


కల్వకుర్తిలో మొక్కలను నాటుతున్న సభ్యులు

కల్వకుర్తి రూరల్, జూలై 9 : హరితహారంలో భాగంగా ప్రతి గ్రామంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పటోళ్ల రాంరెడ్డి స్మారక సమితి సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మున్సిపాలిటీ సమీపంలోని ఖాళీ స్థలంలో వారు రకరకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడ మొక్కలపై ఉందని, ఇంటి సమీపంలో, ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటి వాటిని పెంచాలన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎంపీడీవో వెంకట్రాములు, ఆజాద్ చంద్రశేఖర్ ఉన్నారు.

## మున్సిపాలిటీలో ప్రజావాణి, ప్రజా వేదిక

కల్వకుర్తి, జూలై 9 : కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి, ప్రజావేదిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ తెలిపారు. ప్రతి సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీలో ప్రజావాణి, పాత మున్సిపాలిటీ భవనంలో ప్రతి గురువారం ప్రజావేదికను ఏర్పాటు చేస్తున్నాయని చెప్పారు. మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పొందాల్సిన సేవలు మంచినీటి సరఫరా, మురుగుకాల్వలు, వీధి దీపాల నిర్వహణ, చెత్త సేకరణ వంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి, ప్రజావేదికలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ అశ్రిత్‌కుమార్ చెప్పారు.

## నేడు సమీక్ష సమావేశం

అచ్చంపేటరూరల్, జూలై 9 : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన బడిబాట కార్యక్రమం అమలుపై బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంఈవో రామరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బీకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులతో విద్య వ్యవస్థపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, డీఈవో డాక్టర్ గోవింద రాజులు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశానికి ప్రధానోపాధ్యాయులు పాఠశాల, విద్యార్థుల, ఉపాధ్యాయులకు పూర్తి వివరాలతో హాజరుకావాలని ఆయన కోరారు.

## యూరియా వాడితే అధిక దిగుబడి


మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

లింగాల, జూలై 9 : తక్కువ మోతాదులో యూరియా వాడితే అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయధికారి నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొత్త కుంటపల్లి గ్రామ శివారులో సాగు చేసిన మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులు దాటిన మొక్కజొన్న పంటకు ఎకరాకు ఒక బస్తా చొప్పున యూరియా, 45రోజులు దాటిన మొక్కజొన్న పంటకు తగు మోతాదులో యూరియా వేసుకోవాలని సూచించారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు రైతులు తమ పంటలకు యూరియా వేసుకోవాలన్నారు.

## సీఐని శిక్షించాలి

నాగర్‌కర్నూల్, జూలై 9 : అశ్వరావుపేటలో దళిత ఎస్సై ఆత్మహత్యకు కారకుడైన సీఐని కఠినంగా శిక్షించాలని, ఎస్సై కుటుంబానికి న్యాయం చేయాలని ఎదిరేపల్లి కాశన్న, సామాజిక ఉద్యమకారులు డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీస్‌శాఖల్లో కుల వివక్ష వేధింపులు ఉండడం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడంతో మనస్తాపానికి గురై ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఎస్సై కుటుంబాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.

## చైల్డ్ లేబర్‌ను గుర్తించి పునరావాసం


పాఠ్య, నోట్ పుస్తకాలు అందజేస్తున్న అధికారులు

అచ్చంపేట టౌన్, జూలై 9 : బడి మానేసి గొర్రెల కాపరిగా పనిచేస్తున్న విద్యార్థిని అధికారులు గుర్తించి అతనికి పునరావాసం కల్పించిన ఘటన అచ్చంపేటలో చోటుచేసుకున్నది. పెద్దకొత్తపల్లి మండలం కొత్త యాపట్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింహ కుమారుడు నిమ్మల లింగస్వామి అనే విద్యార్థి రెండు నెలలుగా గొర్రెల కాపరిగా కురువ పాండు వద్ద పనిచేస్తున్నట్లు తెలుసుకొన్న అధికారులు గ్రామానికి వెళ్లి బాలుడిని గుర్తించి అచ్చంపేట పట్టణంలోని ఆశ్రమ పాఠశాలలో మంగళవారం అడ్మిషన్ చేశారు. అలాగే విద్యార్థికి రెండు జతల స్కూల్ యూనిఫాం, రెండు జతల స్పోర్ట్స్ యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో డీటీడీవో కమలాకర్, ఏటీడీవో యాదమ్మ, డిప్యూటీ డీఈవో శంకర్, బయ్యన్న, ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఉప్పునుంతల, జూలై 9 : మండలంలోని తాడూర్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై లెనిన్, యూత్ నాయకులు శేఖర్‌గౌడ్, గోవిందసింగ్, ప్రహ్లాద్, రాంచరణ్, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.